## భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలము : ఆర్టీవో





జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం 24 జనవరి 2025



# ఆ ముగ్గురిలో ఎవరు?

## కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ చీఫ్ అంటూ కాషాయ పార్టీలో చర్చనీయాంశం

- క్లైమాక్స్‌కి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక
- షార్ట్‌లిస్ట్‌లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు సమాచారం.
- హైకమాండ్ మహిళా కోటాలో డీకే అరుణ పేరు పరిశీలిస్తున్నట్లు కూడా చెబుతున్నారు
- రెడ్డి సామాజికవర్గ సమీకరణాలు డీకే అరుణకు ప్లస్ పాయింట్స్‌గా చెబుతున్నారు

2

## అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలి

నిబంధనలకు అనుగుణంగానే అమలు కానున్న పథకాలు.

మండల ప్రత్యేక అధికారి రవీంద్ర ప్రసాద్.



## టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి మంత్రి పొంగులేటి అభినందనలు

టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా గురువారం నూతన కార్యవర్గం తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని అభినందించారు.



# ఆ ముగ్గురిలో ఎవరు?

**హైదరాబాద్ :** తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక క్లైమాక్స్‌కి చేరుకుంది. ఈ నెలాఖరుకే రాష్ట్ర బీజేపీకి కొత్త రథసారథి వస్తారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడంతో.. కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ చీఫ్?? అంటూ కాషాయ పార్టీలో చర్చనీయాంశంగా మారింది.. అయితే.. ఇదే కొశ్చన్‌పై గతకొన్ని రోజులుగా పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయ్. అయితే టీబీజేపీ అధ్యక్షుడి ఎన్నిక ఆల్ మోస్ట్ క్లైమాక్స్‌కి చేరుకుంది. షార్ట్‌లిస్ట్ సైతం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో ముగ్గురు నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. షార్ట్‌లిస్ట్‌లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు సమాచారం..ఈ సారి తనకు ఛాన్స్ ఇవ్వాలంటూ బీజేపీ పెద్దల్ని కలిశారు రామచంద్రరావు.. పార్టీలో మొదట్నుంచి ఉండడం, ఆర్ఎస్ఎస్ మద్దతుతో.. అధ్యక్ష పదవి కోసం రామచంద్రరావు ప్రయత్నాలు చేస్తున్నారు. సునీల్ బన్సల్, బీఎల్ సంతోష్ సహా ముఖ్యనేతలతో.. ఇప్పటికే అధ్యక్ష పదవి ఆశిస్తున్న నాయకులు సమావేశమయ్యారు.. అయితే.. హైకమాండ్ మహిళా కోటాలో డీకే అరుణ పేరు పరిశీలిస్తున్నట్లు కూడా చెబుతున్నారు. రెడ్డి సామాజికవర్గ సమీకరణాలు డీకే అరుణకు ప్లస్ పాయింట్స్ గా చెబుతున్నారు.. అయితే.. ముగ్గురిలో రేసులో ఈటల రాజేందర్ ముందున్నట్లు చెబుతున్నారు. తెలంగాణలో బీసీ నినాదం వినిపించేందుకు ఈటల ఆప్షన్ అని.. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఈటలకు ప్లస్ పాయింట్ అవుతుందని చెబతున్నారు. అయితే.. షార్ట్ లిస్ట్ లో ఉన్న పేర్లను పరిశీలించిన తర్వాత త్వరలోనే కొత్త అధ్యక్షుడిని మోదీ, అమిత్ షా ఫైనల్ చేయనున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి ప్లేస్‌లో గతకొన్ని రోజులుగా చాలా పేర్లే వినిపించాయి. ఈటలతో పాటు ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు పేర్లు తెరపైకి వచ్చాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఉంటారనే ప్రచారం కూడా జరిగింది. ఐతే అన్నీ తోసిపుచ్చుతూ.. ఇప్పుడు 3 పేర్లను షార్ట్‌లిస్ట్ చేసినట్టు తెలుస్తోంది. ఈటల, డీకే అరుణ, రామచంద్రరావు.. ఈ ముగ్గురిలో ఒకరు అధ్యక్ష బాధ్యతలు చేపట్టే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి..తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్ష పదవిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉండాలన్న నిబంధనేది లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను రాష్ట్ర నేతల ఏకాభిప్రాయంతో సెలెక్ట్ చేస్తారని, వారం రోజుల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తర్వాత ప్రెసిడెంట్ ఎవరో తెలిసిపోయిందని, బీఆర్ఎస్ అనేది ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అని, బీజేపీలో వచ్చే అధ్యక్షుడు ఎవరో ఎవరూ చెప్పలేరని కిషన్ రెడ్డి అన్నారు. కొత్త సభ్యత్వాలు,పోలింగ్ బూత్ కమిటీలు,మండల కమిటీలు పూర్తయ్యాయని జిల్లా కమిటీల ఎన్నిక ప్రక్రియ నడుస్తోందని తెలిపారు. 600 మండల కమిటీలు పూర్తి చేస్తే..అందులో 50 శాతంపైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలు ఇచ్చామని తెలిపారు.పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని అన్నారు. తెలంగాణలో ఎవరితో పొత్తు ఉండదని, బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎక్కడా చెప్పలేదని, రాష్ట్ర ఆదాయ వనరులను చూసుకుని ఎన్నికల హామీలు ఇ?వవాలని ఆయన అన్నారు.

# లిస్టుల్లో పేర్లు లేనివారికి బిగ్ రిలీఫ్

**హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా హాడావుడి నెలకొంది. జనవరి 26న నాలుగు సంక్షేమ పథకాల అమలు నేపథ్యం లో.. గ్రామ, వార్డు సభలతో రాష్ట్రవ్యాప్తంగా సందడి వాతావరణం ఏర్పడింది. అయితే.. రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను అధికారులు చదివి వినిపిస్తున్నారు. అయితే.. ప్రజాపాలన సమయంలో, కుల గణన సమయంలో ఇచ్చిన వివరాల ప్రకరమే జాబితాలు తయారు చేస్తామని చెప్పిన సర్కార్.. జాబితాల్లో మాత్రం అర్హులందరి పేర్లు ప్రకటించకపోవటంతో పెద్ద ఎత్తున ఆందో ళనలు వ్యక్తమవుతున్నాయి. తమ పేర్లు ఎందుకు రాలేదని అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. అయితే.. అర్హులైన వారి పేర్లు జాబితాల్లో రాకపోతే ఎలాంటి ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని.. మళ్లీ దరఖాస్తులు ఇస్తే పరిశీలిస్తామని అధికారులు చెప్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చివరి లబ్ధిదారుడికి కూడా సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ క్రమంలోనే.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి భరోసా ఇచ్చారు. ఐదేళ్ల పాటు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటామని.. పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే..



ప్రచారంలో ఉన్న జాబితా ఫైనల్ లిస్ట్ కాదని.. అవి కేవలం వెరిఫికేషన్ కోసం మాత్రమేనని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.ఇదే క్రమంలో.. బీఆర్ఎస్ అధ్యయన కమిటీపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో కేవలం 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చినట్టుగా మంత్రి గుర్తుచేశారు. కానీ.. తాము మాత్రం లక్షల్లో ఇవ్వబోతున్నట్లు వివరించారు.కొత్త రేషన్ కార్డుల జారీపై గ్రామాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టి.. ప్రజలకు వాస్తవాలు వివరించాలని ప్రజా ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. జనవరి 26 వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నట్టు తెలిపారు. తెలంగాణలోని అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందే వరకూ కొనసాగిస్తామని వెల్లడించారు. సామాజిక ఆర్థిక సర్వే, ప్రజా పాలన దరఖాస్తులు, కులగణనతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో గతంలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. మరోవైపు.. కృష్ణా జలాలపై కూడా అబద్ధాలు చెబుతున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.మనకు రావాల్సిన నీళ్లను.. బీఆర్ఎస్ ప్రభుత్వం వాళ్లకి అన్యాయంగా అప్పగించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇంటర్ విద్యార్థి కనబడుటలేదు

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రిన్సిపల్**



మధిర ఆర్ సి ప్రజా జ్యోత

బోనకల్లు మండలం రేపల్లె గ్రామానికి చెందిన చల్లా కృష్ణ కుమారుడు మహేశ్వరరావు (M P C) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం) కృష్ణాపురం గురుకుల కళాశాలలో చదువుతున్నారు. సెలవులు ముగించుకొని గురువారం సాయంత్రం నాలుగు గంటలకి కృష్ణాపురం గురుకుల కళాశాలకు వచ్చిన అప్పటినుండి కనబడటం లేదని కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అదేవిధంగా రూరల్ పోలీసులకు ప్రిన్సిపాల్ ఫిర్యాదు చేశారు. భయాందోళనలకు గురైన విద్యార్థి తల్లిదండ్రులు పై ఫోటోలో కనిపిస్తున్న తమ కుమారుడు ఎవరైనా చూస్తే ఈ కింది నెంబర్ కు సమాచారం అందించగలరని తల్లిదండ్రులు కోరుతున్నారు. 9912944860

# సిరిపురం హై స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డిపిఓ



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మండల పరిధిలోని సిరిపురం ఉన్నత పాఠశాలను జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండి పెడుతున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి కష్టపడి చదువుకొని రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి జిపిఏ సాధించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం మురళీమోహన్ పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేత




మధిర ప్రజా జ్యోతి

రైల్వే ట్రాక్ నిర్మాణ పనుల దృష్ట్యా రైల్వే అండర్ బ్రిడ్జి దారి ఆర్ వి కాంప్లెక్స్ వైపు నుంచి మరియు లడకబజార్ వైపు నుంచి మూసివేయబడింది. వాహనదారులు, ప్రజలు గమనించగలరు.

# టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి మంత్రి పొంగులేటి అభినందనలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా గురువారం నూతన కార్యవర్గం తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఈ ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి ఉద్యోగుల సహకారం అవసరం అని తెలిపారు. వారికి రావలసిన పెండింగ్ బకాయిలు త్వరలోనే ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం టీఎన్జీవోస్ యూనియన్ కి ఉంటుందని తెలిపారు. త్వరలో ఏర్పాటు చేసే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి తప్పకుండా హాజరై ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వల్లపు వెంకన్న , సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, కరణ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ లలితకుమారి, జాయింట్ సెక్రటరీ లు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, యాకూబ్ పాషా , జాయింట్ సెక్రటరీ ఉమెన్ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్ , నెల్లూరి విజయ ఖమ్మం నగర శాఖ కమిటీ అధ్యక్షులు రమణా యాదవ్, శంకర్, నెల్లూరి రవి, పవన్, ప్రవీణ్ ముఖీత్ , మన్మధరావు, ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, కార్యదర్శి లింగమూర్తి, రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షులు వీరయ్య , రుక్మారావు మన్మధరావు, రాజ్ కుమార్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కర్మాగారంలో సెక్యూరిటీ రివ్యూ కమిటీ మీటింగ్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గురువారం ఉదయం ఖమ్మం జిల్లా కారాగారమునందు సెక్యూరిటీ రివ్యూ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి చైర్మన్ గా సునీల్ దత్ ఐపీఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖమ్మం కన్వీనర్ గా ఏ శ్రీధర్, పర్యవేక్షణ అధికారి, జిల్లా కారాగారం ఖమ్మం, మెంబర్ గా సుశీల్ కుమార్ సింగ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (AR), City Armed Reserve, ఖమ్మం, జిల్లా సబ్ జైళ్ళ అధికారి జి వెంకటేశ్వర్లు విచ్చేసి కారాగారం నందలి అన్ని బ్లాకులు పరిశీలించి ఖైదీలతో మాట్లాడినారు. నిరక్షరాసులైన ఖైదీలకు వారి సంతకం మరియు అక్షరమాల నేర్పించడం చూసి ప్రశంసించారు. కారాగారం భద్రతకు సంబంధించి అన్ని విషయాలు పరిశీలించినారు. కారాగారం నందలి పచ్చదనం, పరిశుభ్రత బాగా ఉందని ఇలాగే కొనసాగించాలని తెలియజేశారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

మధిర ఆర్సి ప్రజా జ్యోతి



మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి పూలతో నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ జననం ఉండి మరణం లేని ఏకైక వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని భారత స్వాతంత్రోద్యమంలో భారత జాతీయ సైన్యాధిపతి గా కీలక పాత్ర పోషించారని ఇలాంటి గొప్ప గొప్ప మహానుభావుల త్యాగ ఫలితం మన స్వాతంత్ర్యమని ఆ మహానుభావుడు జన్మదినం సందర్భంగా గుర్తు చేసుకుని నివాళు లర్పించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, చుక్కా రాంబాబు, గండూరి రాంబాబు, కస్తాల సతీష్, వందనపు శ్రీనివాసరావు, ఇన్ స్టైల్ రాము, షేక్ సుకూర్, మాచర్ల శ్రీనివాసరావు, ఎల్వి రెడ్డి, అన్నపూర్ణ శాస్త్రి, సముద్రాల ఉపేంద్ర, వట్టే సైదులు, చింతల నాగేశ్వరరావు, చింతల అప్పారావు, గొర్రెముచ్చు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాగిజావ పంపిణీ

కారేపల్లి, జనవరి 23, ప్రజా జ్యోతి:



సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గురువారం రాగిజావ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున్న పౌష్టికాహారం అవసరం అనే ఉద్దేశంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ సహకారంతో విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేస్తున్నామని, వార్షిక పరీక్షల వరకు ఈ పంపిణీ కొనసాగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## తిలక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావులి తమపై ఉంచిన గురుతర బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని ఖమ్మం మార్కెట్ చైర్మన్ గా నియమితులైన ఎరగార్ల హనుమంతరావులి తెలిపారు .ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఎ బ్లాక్ అధ్యక్షుడు,లి 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్‌లి ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ, డైరెక్టర్ షేక్ లతీఫ్ తదితరులు కలిశారు. చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ లను తిలక్ తన నివాసంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తీసుకోవాలని చర్యలపై నాయకులు ముచ్చటించుకున్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వారి సందర్భంగా



ప్రస్తావించుకున్నారు. తుమ్మల నాగేశ్వరరావులి వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక కృషిని కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులులితుమ్మలలి సేవలను కొనియాడారు. తమను నమ్మి బాధ్యతలు అప్పగించిన లితుమ్మల కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

కల్లూరు జనవరి 23(ప్రజా జ్యోతి):

కల్లూరులో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి కమిటీ సీనియర్ నాయకులు జాస్తి శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ పొట్రు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఏపీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత పట్టుదల,తండ్రి చంద్రబాబు నాయుడు క్రమశిక్షణతో విలువలు కూడిన రాజకీయాలు చేస్తూ లోకేష్ తన రాజకీయ జీవితంలో ముందుకు సాగుతున్నారని అభివర్ణించారు.ప్రపంచ దేశాల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ఖ్యాతిని చాటి చెప్పారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ ని గౌరవిస్తూ భారతరత్న బిరుదు ప్రకటించాలని వారి డిమాండ్ చేశారు.ఏపీ,తెలంగాణ రాష్ట్రాల్లో స్వర్గీయ నందమూరి తారక



రామారావు రాజకీయ జీవితాన్ని సేవలను తెలుపుతూ రెండు ప్రభుత్వాలు ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి,వేడుకలను అధికారికంగా జరపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కట్ట గోపాలరావు, నాగేశ్వరావు కంపాటి గురవయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలము : ఆర్టీవో

**-రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ఆర్టీవో వెంకట రమణ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా
నగరంలోని బ్లుమింగ్ మైండ్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి ఆర్టీసీ నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ








విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు.

## అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలి

**-నిబంధనలకు అనుగుణంగానే అమలు కానున్న పథకాలు.**
**-మండల ప్రత్యేక అధికారి రవీంద్ర ప్రసాద్.**





కారేపల్లి, జనవరి 22, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో గ్రామ సభలో ప్రాథమిక లబ్ధిదారుల జాబితా యందు అభ్యంతరాలు ఉంటే ప్రజలు తెలియపరిస్తే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని గ్రామసభ ప్రత్యేక అధికారి ఎంపీ ఓ,ఏం. రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం మాదారం, రేగుల గూడెం, పంచాయతీలలో గురువారం ఈ నెల 26వ తేదీన అమలు కానున్న నాలుగు పథకాలకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించారు. మాదారం. కొత్త తండా గ్రామ సభ పంచాయతీ కార్యదర్శి వాసం విజయ్ కుమార్ పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎంపీఓ మాట్లాడుతూ ప్రాథమిక జాబితాలోని లబ్ధిదారుల ఎంపికపై అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో తెలిపితే విచారణ నిర్వహించి అర్హులకు అవకాశం ఇస్తామన్నారు. నాలుగు పథకాలకు సంబంధించి అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు, వీటి పరిశీలనకై మండల పంచాయతీ స్థాయి అధికారులు నివేదిక తయారుచేసి జిల్లా అధికారులకు పంపుతామన్నారు. జాబితాలో రానివారు ఎవరు ఆందోళన పడవద్దని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన యందు పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2023ు 2024 సంవత్సరంలో 20 రోజులపాటు ఉపాధి హామీ పనులు చేసిన వారి జాబితా కనుగుణంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఖమ్మం నగరంలో పర్యటించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**-జనవరి 24న ఖమ్మం నగరం 8వ డివిజన్ లో, జనవరి 25న 15వ డివిజన్ లో పర్యటించనున్న మంత్రివర్యులు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు జనవరి 24న, 25న రెండు రోజుల పాటు ఖమ్మం నగరంలో పర్యటించనున్నారు. జనవరి 24న ఉదయం 9-30 గంటలకు గంటలకు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ బాలాపేటలో బల్లెపల్లి నుండి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జనవరి 25న ఉదయము 11 గంటలకు ఖమ్మం నగరం 15 డివిజన్ అల్లిపురంలో అల్లిపురం నుండి రామకృష్ణాపురం వరకు, అలాగే అల్లిపురం నుండి జంగాల కాలనీ వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

# హెూంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేయాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య**
**-సీఎస్, సీఎం, హెూంమంత్రికి లేఖ**



**అమరావతి: జనవరి23, ప్రజా జ్యోతి :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హెూంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)కు గురువారం ఆయన ఒక లేఖ రాశారు. వాటి ప్రతులను సీఎం నారా చంద్రబాబుకు, హెూంమంత్రి వంగలపూడి అనితకు పంపారు. 15 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమితుల్కైన దాదాపు 400 మంది హెూంగార్డులు చాలీచాలని రోజు వారి వేతనాలతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారంతా ఆంధ్రప్రదేశ్ స్థానికతను కలిగి ఉన్నారని, ఇంటర్మీడియట్ వరకు వారి చదువు ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగిందని, దీంతో వారు తెలంగాణలో నాన్ లోకల్‌గా పరిగణించబడుతున్నారని పేర్కొన్నారు. ఈ కారణాలతో తెలంగాణలోని కానిస్టేబుల్ ఎంపికలో హెూంగార్డులకు ఇచ్చే వెసులుబాటును కోల్పోతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కానిస్టేబుల్ ఎంపికలో దరఖాస్తు చేసుకోగా, వారి సర్వీసు తెలంగాణలో ఉండటంతో..వారికి ఆంధ్రప్రదేశ్ కోటా వర్తించబోదని చెబుతున్నారని, ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హెూంగార్డులు నష్టపోతున్నారన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు తదితర అన్ని సంక్షేమ పథకాలనూ కోల్పోవడంతోపాటు, వారి పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. తెలంగాణలో పనిచేస్తున్న హెూంగార్డుల మనోవేదన్ని అర్థం చేసుకుని వారిని ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రం స్థానికత కలిగి..ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 400 మంది హెూంగార్డులు పనిచేస్తున్నారన్నారు. దీంతో తెలంగాణ స్థానికత కలిగిన 400 మంది హెూంగార్డులను తెలంగాణకు బదిలీచేసి, ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన 400 మంది హెూంగార్డులను ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయడం వల్ల ప్రభుత్వంపై ఎలాంటి బడ్జెట్ భారం ఉండబోదని ఆయన తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హెూంగార్డులను వారి స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో ఈశ్వరయ్య విజ్ఞప్తి చేశారు.

## ఆటో డ్రైవర్ హత్య.. నిందితుడి అరెస్టు

**జనవరి23, ప్రజా జ్యోతి :**



సుబేదారిలో నడిరోడ్డుపై దారుణ హత్యకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడితో పాటు హత్యకు గురైన మరో ఆటో డ్రైవర్ మాచర్ల రాజ్ కుమార్ మడికొండకు చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం కారణంగా ఈ హత్య జరిగినట్లు హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వెల్లడించారు.

# మండలంలో ముగిసిన గ్రామసభలు

**కారేపల్లి, జనవరి23, ప్రజా జ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ పథకాలు అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన గ్రామసభలు గురువారంతో ముగిశాయి. మండల పరిధిలోని సింగరేణి, మాదారం, పేరుపల్లి, అప్పాయి గూడెం, భాగ్యనగర్ తండా, రేగుల గూడెం, చీమలపాడు, పాటిమీది గుంపు, ఉసిరికాయలపల్లి, బోటితండా, జైత్రాం తండా గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభలో ప్రకటించిన జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలపడంతో గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ గ్రామాల్లో గ్రామసభలు ప్రశాంతంగా ముగిసినాయి. భాగ్యనగర్ తండా, సింగరేణి, ఉసిరికాయలపల్లి గ్రామాలలో గ్రామస్తులు అసలైన లబ్ధిదారులకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగర్ తండా గ్రామంలో మండల ప్రత్యేక అధికారి సురేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభలో ప్రత్యేక అధికారులు తహశీల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో జి సురేందర్, ఎంపీఓ రవీంద్రప్రసాద్, వ్యవసాయ అధికారి బట్టు అశోక్, మహేందర్, డి జయరాజు, ఎం అప్పారావు, జి సందీప్, ఎం రాజీవ్ గాంధీ, కార్యదర్శులు నిరంజన్, కృష్ణవేణి, రామకృష్ణ, అశోక్, మూడు హరి, విజయ్ కుమార్, అంజయ్య, అనిల్ కుమార్, రామకృష్ణ, నెహ్రూ, వెంకటేష్, ఆయా గ్రామసభల ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్

**– తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**







ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలో భక్త రామదాసు కళాక్షేత్రం నందు గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆరోగ్యానికి పథకాలు ప్రజలకు అందుతున్నాయని రేషన్ కార్డ్ లేని వారికి రేషన్ కార్డులు ఇల్లు లేని పేదలకి ఇందిరమ్మ ఇల్లు, డివిజన్లో 80% మంది ప్రజలకు సంక్షేమ పథకాల మంజూరు జాబితాలో పేర్లు రావడం జరిగింది ఇంకా ఎవరైనా నిరుపేదలు అయ్యుండి జాబితాలో పేరు రాకుండా ఉన్నవారు ఎవరైనా ఉంటే పేరు నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. గ్రామ సభలో గుండెపుడి జగదీష్ మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకం కచ్చితంగా అర్హులైన నిరుపేదలకు అందేలా చూస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు ఖమ్మం శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కు 44వ డివిజన్ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అధికారులు, మాజీ కౌన్సిలర్ పువ్వాడ పార్థసారథి సిపిఎం సిపిఐ నాయకులు మైనార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాకుంభమేళా.. 10 కోట్లకు పుణ్యస్నానాలు



**జనవరి23, ప్రజా జ్యోతి :**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాతో ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్ రాజ్ కళకళలాడుతోంది. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఇప్పటివరకు త్రివేణి సంగమంలో 10 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు 30 మరో లక్షల మంది పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపింది.

## శ్రీకాళహస్తిలో భార్యకు నిప్పంటించిన భర్త



**జనవరి23, ప్రజా జ్యోతి :**

శ్రీకాళహస్తిలో దారుణం జరిగింది. పట్టణంలోని పెద్ద మసీదు వీధికి చెందిన ఆరిఫా(50)పై ఆమె భర్త పర్వేష్ బుధవారం పెట్రోల్ పోసి నిప్పంటించాడు. గమనించిన స్థానికులు పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి సీరియస్ గా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారు. కుటుంబ సభ్యులు శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ గోపి ప్రకటించారు.